www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
బుధవారం 17, జూలై 2024
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 140 | పేజీలు : 04 | వెల : 05

బోనం ఎత్తిన మంత్రి సురేఖ

వరంగల్ నగరంలో బుధవారం జరిగిన బీరన్న స్వామి బోనాల కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని బోనం ఎత్తుకొని పోచమ్మ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– అక్షర దర్బార్, వరంగల్

02

భూపాలపల్లికి మహార్దశ



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు అడుగులు

- రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద కొడంగల్, మధిరలో ఏర్పాటు
- సర్కార్ ఆమోదం లభిస్తే మూడో ప్రాజెక్టు భూపాలపల్లి నియోజకవర్గంలోనే..!
- గణపురం మండలం మైలారం గ్రామంలో ఇప్పటికే భూసేకరణ పూర్తి
- 150 ఎకరాలకుపైగా అనువైన స్థలం
- ప్రభుత్వానికి నివేదిక పంపిన కలెక్టర్
- త్వరలోనే ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలన్నీ ఇక ఒకేచోట..
- ఫలించనున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి

భూపాలపల్లి నియోజకవర్గంలో గురుకులాలు కొత్త శోభను సంతరించుకోనున్నాయి. అరకొర వసతులు, అద్దె భవనాలు, శిథిలావస్థలో కొనసాగుతున్న గురుకులాల స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం 'సమీకృత గురుకులాల (ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్) విధానాన్ని తీసుకురానుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సాధారణ గురుకులాలన్నింటినీ ఒకే చోట ఏర్పాటు చేయనుంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున సమీకృత గురుకులాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్న సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా వీటిని నిర్మిస్తున్నారు. ఈ క్రమంలోనే భూపాలపల్లి నియోజకవర్గంలోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు అధికారులు 150 ఎకరాలకుపైగా భూసేకరణ పూర్తిచేశారు. ఇందుకు సంబంధించిన నివేదికను అప్పటి కలెక్టర్‌భవేష్ మిశ్రా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. సర్కార్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లయితే మూడో ప్రాజెక్టుగా భూపాలపల్లిలో పనులు ప్రారంభంకానున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డితో శంకుస్థాపన చేయించేందుకు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కృషిచేస్తున్నట్లు సమాచారం. దాదాపు రూ.20 కోట్లతో.. కార్పొరేట్ తరహాలో భవనాలను నిర్మించనున్నారు.

– అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

వీధి కుక్కల దాడిలో బాలుడి మృతి

02

సీఎం విచారం.. చర్యలకు ఆదేశం

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

04

రుణమాఫీకి సర్వం సిద్ధం

04

తెలంగాణ రైతులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్న రైతు రుణమాఫీకి సర్వం సిద్ధమైంది. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా రేపు (గురువారం) సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో రూ. 1 లక్ష వరకు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షలలోపు రుణాలను మాఫీ చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. ఆగస్టు 15 కల్లా రుణమాఫీ చేసి తీరతామని సీఎం ఇప్పటికే ప్రకటించారు. ఇందుకోసం మొత్తంగా రూ.31 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మంత్రివర్గ ఆమోదంతో మాఫీ అమలు మార్గదర్శకాలను ప్రభుత్వం ఇప్పటికే జారీ చేయగా కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరింత స్పష్టతనిచ్చారు. లక్ష రూపాయల్లోపు రుణాలను ఈనెల 18న మాఫీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే బడ్జెట్ విడుదలకు సైతం ఉత్తర్వులిచ్చినట్లు సమాచారం. రెండు లక్షల రూపాయల రుణమాఫీకి మొత్తం రూ.31వేల కోట్లు అవసరం. అందులో లక్ష రూపాయల కంటే తక్కువ ఉన్న రుణాల మొత్తం మూడో వంతు లోపు మాత్రమే ఉంటుందని సమాచారం. వాటిని మాఫీ చేసేందుకు 7 వేల నుంచి 8 వేల కోట్లు అవసరం ఉంటుందని చెబుతున్నారు. -అక్షర దర్బార్, హైదరాబాద్

- గురువారం రైతుల ఖాతాల్లోకి రూ.1 లక్ష
- ఆగస్టు 15కల్లా మిగిలిన మొత్తం జమ
- రైతు వేదికల్లో సంబురాలకు ఏర్పాట్లు

- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు అడుగులు
- రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద కొడంగల్, మధిరలో ఏర్పాటు
- సర్కార్ ఆమోదం లభిస్తే మూడో ప్రాజెక్టు భూపాలపల్లి నియోజకవర్గంలోనే..!
- గణపురం మండలం మైలారం గ్రామంలో ఇప్పటికే భూసేకరణ పూర్తి
- 150 ఎకరాలకుపైగా అనువైన స్థలం..
- ప్రభుత్వానికి నివేదిక పంపిన కలెక్టర్
- త్వరలోనే ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలన్నీ ఇక ఒకేచోట..
- ఫలించనున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృషి

భూపాలపల్లికి మహర్దశ !

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

భూపాలపల్లి నియోజకవర్గంలో గురుకులాలు కొత్త శోభను సంతరించుకోనున్నాయి. అరకొర వసతులు, అద్దె భవనాలు, శిథిలావస్థలో కొనసాగుతున్న గురుకులాల స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం 'సమీకృత గురుకులాల (ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్) విధానాన్ని తీసుకురానుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సాధారణ గురుకులాలన్నింటినీ ఒకే చోట ఏర్పాటు చేయనుంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున సమీకృత గురుకులాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్న సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా వీటిని నిర్మిస్తున్నారు. ఈక్రమంలోనే భూపాలపల్లి నియోజకవర్గంలోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు అధికారులు 150 ఎకరాలకుపైగా భూసేకరణ పూర్తిచేశారు. ఇందుకు సంబంధించిన నివేదికను అప్పటి కలెక్టర్ భవేష్ మిశ్రా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. సర్కార్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లయితే మూడో ప్రాజెక్టుగా భూపాలపల్లిలో పనులు ప్రారంభంకానున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డితో శంకుస్థాపన చేయించేందుకు ఎమ్మెల్యే సత్యనారాయణరావు కృషిచేస్తున్నట్లు సమాచారం. దాదాపు రూ.20 కోట్లతో.. కార్పొరేట్ తరహాలో భవనాలను నిర్మించనున్నారు.

- ఇదీ ప్రస్తుత పరిస్థితి..

ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 1022 గురుకులాలు ఉన్నాయి. వీటిలో సుమారు 400 వందలు మాత్రమే సొంత భవనాల్లో ఉండగా.. 6 వందలకు పైగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. తెలంగాణ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూట్ (ట్రైస్)కు మాత్రమే 35 సొంత భవనాలున్నాయి. ఎస్సీ గురుకులాలు 163 సొంత భవనాల్లో ఉండగా.. 105 అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. గిరిజన గురుకులాలు 145 సొంత, 43 అద్దె భవనాల్లో ఉన్నాయి. బీసీ గురుకులాలు 21 సొంత, 306 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మైనారిటీ గురుకులాలు 30 సొంత, 174 అద్దె భవనాల్లో ఉన్నాయి. ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్న వాటిలోనూ కొన్ని భవనాలు వినియోగానికి అనువుగా లేవు. దీంతో గురుకులాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో సీఎం వీటిపై ప్రత్యేక దృష్టి సారించారు. సమీకృత గురుకులాల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, 20–25 ఎకరాల స్థలాన్ని చూడాలని, ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం ఆదేశాలు జారీచేశారు. సమీకృత గురుకులాలకు సంబంధించిన రెండు డిజైన్లను అధికారులు సీఎంకు అందించారు. వాటిలో ఒకదాన్ని ఆయన ఆమోదించనున్నారు. ఈ గురుకులాలను పైలట్ ప్రాజెక్టు కింద రేవంత్ సొంత నియోజకవర్గం కొడంగల్, భట్టి నియోజకర్గం మధిరలో ప్రారంభించనున్నారు. జీ+3 అంతస్తుల్లో తరగతి గదులు, జీ+3 అంతస్తులతో మరో భవనంలో కల్చరల్ సెంటర్, జీ+8 అంతస్తుల్లో హాస్టల్, మెస్; క్రీడా మైదానం సహా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగేలా ఈ భవన సముదాయాలను నిర్మించనున్నారు. గురుకుల భవనాలను కేంద్రం నిర్దయించిన నమూనాలో నిర్మిస్తే, గ్రాంట్ల రూపంలో కొంత మేరకు నిధులు అందించేందుకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కేంద్రం నుంచి సాయం అందకపోతే.. బ్యాంకుల నుంచి రుణం తీసుకుని నిర్మాణం చేపట్టనున్నారు.

మైలారం వద్ద భూసేకరణ..

భూపాలపల్లి నియోజకవర్గంలో సమీకృత గురుకులాల ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని ఇక్కడకూ తీసుకురావాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు గణపురం మండలం మైలారం (గాంధీనగర్) గ్రామం వద్ద అధికారులు భూసేకరణ పూర్తిచేశారు. గణప సముద్రానికి ఎదురుగా గుట్టల మధ్యన ఉన్న సుమారు 200 ఎకరాలను అనువైన స్థలంగా గుర్తించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సెంటర్‌లో, ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని భావిస్తున్నారు. భూసేకరణకు సంబంధించిన నివేదికను కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభించినట్లయితే వెంటనే పనులు ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లుచేస్తున్నారు. ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భూపాలపల్లికి రప్పించి ఆయనతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేయించాలనే ఆలోచనతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఉన్నారు. నియోజకవర్గంలో సమీకృత గురుకులాల సముదాయం మంజూరైతే సుమారు 5 నుంచి 6 వేల మంది పేద పిల్లలకు కార్పొరేట్ తరహా విద్య అందనుంది.

వీధి కుక్కల దాడిలో బాలుడి మృతి

- సీఎం విచారం..
- పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

అక్షర దర్బార్, హైదరాబాద్: వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరిని వదిలిపెట్టకుండా దాడి చేసి గాయపరుస్తున్నాయి ఇటీవల కాలంగా కుక్కల దాడిలో గాయపడిన కొందరు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా హైదరాబాద్ లోని జవహర్ నగర్ లో ఇదే జరిగింది. మంగళవారం వీధి కుక్కలు దాడి చేసి రెండేళ్ల బాలుడిని చంపేశాయి. ఈ ఘటనపై బుధవారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తనను కలిచివేసిందని, భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి ఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్క కాటుకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం ఆదేశించారు.

బోనం ఎత్తిన మంత్రి సురేఖ

- పాల్గొన్న మేయర్

అక్షర దర్బార్, వరంగల్: వరంగల్ ఓ-సిటీలో బుధవారం బీరన్న బోనాల కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని బోనం ఎత్తుకొని పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ నగర ప్రజలకు పోచమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం
17.07.2024

వామ్మో.. ఇదేం రోడ్డు..!

- చెరువును తలపిస్తున్న సీసీ రోడ్డు
- నడవలేని స్థితిలో ప్రజలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల వేడుకోలు

అక్షర దర్బార్,తొర్రూరు: ఏ ప్రభుత్వమైనా ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సౌకర్యం కోసం గ్రామాలలో సీసీ రోడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. కానీ పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో మాత్రం వేసిన కొన్ని సీసీ రోడ్లు మాత్రం అగమ్యగోచరంగా మారి కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది.

చెరువును తలపిస్తున్న సీసీ రోడ్డు

మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో పద్మశాలి బజార్ లో నివాసముంటున్న కొమ్మనబోయిన వెంకన్న, తంగళ్ళపల్లి శంకరయ్య ఇండ్ల వద్ద గల సీసీ రోడ్డు ప్రజలకు నడవడానికి వీలు లేకుండా చిన్నపాటి వర్షానికే నీరు బయటకు వెళ్ళకుండా రోడ్డుపై నిలిచి చెరువును తలపిస్తుంది. చిన్నపాటి వర్షానికే సీసీ రోడ్డా లేక మురికి కాలువ అనే విధంగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు కాంట్రాక్టర్ ఎంత చెప్పినా వినకుండా ఇక్కడున్న ప్రజాప్రతినిధికి కాలనీవాసులు ఎంత మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయింది. ఇంత వంపుగా రోడ్డు పోయడం వల్ల నీళ్లు ఇక్కడే నిలిచిపోవడం వలన ఈ వర్షాకాలంలో దోమలు, ఈగల బెడదతో చుట్టుపక్కల ఉన్న ఇండ్ల వాసులు రోగాల బారిన పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. సీసీ రోడ్డు నిర్మించే క్రమంలో మట్టిపోసి చదును చేస్తే ఈ విధంగా నీరు నిలిచేది కాదని, ఇది కచ్చితంగా అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమేనని చర్చించుకుంటున్నారు. ఈ తప్పిదాన్ని ఈ ప్రభుత్వం పట్టించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అంటున్నారు.

కమీషన్ల కోసం ఇంత కక్కుర్తా?

ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందిస్తారనే ఉద్దేశంతో ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రతినిధులు ఎక్కువ కమిషన్ల కోసం కక్కుర్తి పడడం వాళ్ల సంపాదనే ధ్యేయంగా ప్రజలను మోసం చేస్తూ ఇంత దారుణానికి ఒడిగట్టడం దారుణమని, కాలనీవాసులు మండిపోతున్నారు. సీసీ రోడ్డు పోసే క్రమంలో ఇక్కడ ఒంపు ఉందని ఎంత చెప్పినా వినకుండా కాంట్రాక్టర్ చెప్పిన మాటలతో ప్రజాప్రతినిది పని చేయించడం సమంజసమేనా అని కమిషన్ల కోసం ఇంత దారుణానికి వడికడతారా, ఇదేనా ప్రజాస్వామ్యం అంటూ ఆగ్రహంతో వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజులలో అలాంటి ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కనీసం ఈ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే అయినా ఆలోచించి మాకు ఇక్కడ నడిచే విలుగా కొత్త సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారు.

లక్కీడ్రా విజేతలను ప్రకటిస్తున్న ఆర్టీసీ అధికారులు

ఆర్టీసీ డీలక్స్ లక్కీడ్రా విజేతలకు బహుమతులు ప్రదానం

హన్మకొండ: ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను అందజేసినట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. బుధవారం హన్మకొండ బస్టాండులో హనుమకొండ–ఉప్పల్–హైదరాబాద్ రూటులో తిరిగే డీలక్స్ బస్సులకు సంబంధించి మహిళా ప్రయాణికుల లక్కీ డ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆర్ఎం పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ప్రథమ బహుమతి కొత్తగూడెంకు చెందిన మండల రాజ్యం, వరంగల్ ఎస్బీహెచ్ కాలనీకి చెందిన ఎం.ఊర్మిళ(ద్వితీయ), హనుమకొండ గుడిబండల్ కు చెందిన మౌనిక(తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్స్ కే.భాను కిరణ్, మాధవరావు, వరంగల్ –1,2, జనగామ, తొర్రూరు, మహబూబాబాద్ భూపాలపల్లి, నర్సంపేట, పరకాల డిపోల మేనేజర్లు మోహన్ రావు, సురేష్, జ్యోత్స్న, పద్మావతి, శివప్రసాద్, లక్ష్మీనారాయణ, ప్రసన్నలక్ష్మి, రవి చందర్, హనుమకొండ డిపో మెకానిక్ సూపర్ వైజర్ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కేఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని పాత మసీదు రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతి గౌడ్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, ఎన్ఎస్ యూఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్, కాంగ్రెస్ వార్డు అధ్యక్షుడు కొక్కిరాల స్వాతి–తిరుపతిరావు, కాంట్రాక్టర్ తనుగుల సుధాకర్, మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ అలీ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

గంజాయి విక్రయదారుడు అరెస్ట్

అక్షర దర్బార్, హనుమకొండ: యువతకు గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని సుబేదారి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు నిందితుడి నుంచి సుమారు రూ.1.50 లక్షల విలువ గల ఆరు కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి మీడియాకు వివరాలను వెల్లడించారు. కాజీపేట విష్ణుపురికి చెందిన ఫ్రాన్సియా ఆడం కారు డ్రైవర్ గా పని చేస్తూనే గంజాయికి అలవాటు పడటంతో నిందితుడు గంజాయికి ఉన్న విలువను గుర్తించి తాను కూడా గంజాయి అమ్మి సులభంగా డబ్బు సంపాదించాలని అనుకున్నాడు. ఇందుకోసం నిందితుడు గతంలో భద్రాచలంలో పరిచయమైన హుస్సేన్ అనే వ్యక్తి ద్వారా ఒడిషా నుండి గంజాయిని తెప్పించుకొని వరంగల్ ట్రై సిటీ పరిధిలో గంజాయి అవసరమైన వ్యక్తులకు ఎక్కువ ధరకు విక్రయించే వాడు. ఇదే రీతిలో బుధవారం ఉదయం హంటర్ రోడ్డులోని కోడెం ఫంక్షన్ హాల్

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ

వద్ద సుబేదారి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా కనిపించిన నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడి వద్ద గంజాయి గుర్తించి, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. గంజాయి విక్రయదారున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సుబేదారి ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై గాలిబ్ తో పాటు ఏఎస్ఐ రాజయ్య, కానిస్టేబుల్ సత్యనారాయణ, ఆలీ, ప్రభాకర్ లను హనుమకొండ ఏసీపీ అభినందించారు.

అంతిమ యాత్రలో పాల్గొన్న ఎర్రబెల్లి, చల్లా చర్మారెడ్డి

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

అక్షర దర్బార్, సంగెం : మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి సుబ్బారావు మంగళవారం మృతిచెందారు. కాగా, బుధవారం సుబ్బారావు భౌతిక దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారివెంట మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచులు గన్ను శారద సంపత్, దొనికల శ్రీనివాస్ రమ, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

భక్తజన సందోహం కాళేశ్వరం

- వైభవంగా తొలిఏకాదశి వేడుకలు
- గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం భక్తజన సందోహంతో మారింది. బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయం నుండే గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కలు చెల్లించారు. మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ తో పాటు తెలంగాణలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో కాళేశ్వరం భక్తజన సందోహంతో మారింది. నదీ ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మందరగిరిలో డీఎస్పీ ప్రత్యేక పూజలు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీఎస్పీ దంపతులకు పూజారి నవీన్ స్వాగతం పలికి స్వామివారి శేషవస్త్రాలను అందించి ఆశీర్వచనాన్ని అందజేశారు. డీఎస్పీ వెంట మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఉన్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అక్షర దర్బార్,మహాదేవపూర్ : వాతావరణ శాఖ భూపాలపల్లి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అల్పపీడన ప్రభావంతో ఈనెల 19 వరకు భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపిందని, ప్రజలు సాధ్యమైనంత వరకు ఇంట్లోనే ఉండాలని సూచించారు. మత్స్యకారులు చాపల వేటకు వెళ్లకూడదని కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకి రావొద్దని సూచించారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

రుణమాఫీకి సర్వం సిద్ధం

- గురువారం రైతుల ఖాతాల్లోకి రూ. లక్ష
- ఆగస్టు 15కల్లా మిగిలిన మొత్తం జమ
- రైతు వేదికల్లో సంబురాలకు ఏర్పాట్లు

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ రైతులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్న రైతు రుణమాఫీకి సర్వం సిద్ధమైంది. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా రేపు (గురువారం) సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో రూ. 1 లక్ష వరకు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షలలోపు రుణాలను మాఫీ చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. ఆగస్టు 15 కల్లా రుణమాఫీ చేసి తీరతామని సీఎం ఇప్పటికే ప్రకటించారు. ఇందుకోసం మొత్తంగా రూ.31 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మంత్రివర్గ ఆమోదంతో మాఫీ అమలు మార్గదర్శకాలను ప్రభుత్వం ఇప్పటికే జారీ చేయగా కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరింత స్పష్టతనిచ్చారు. లక్ష రూపాయలల్లోపు రుణాలను ఈనెల 18న మాఫీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే బడ్జెట్ విడుదలకు సైతం ఉత్తర్వులిచ్చినట్లు సమాచారం. రెండు లక్షల రూపాయల రుణమాఫీకి మొత్తం రూ.31వేల కోట్లు అవసరం. అందులో లక్ష రూపాయల కంటే తక్కువ ఉన్న రుణాల మొత్తం మూడో వంతు లోపు మాత్రమే ఉంటుందని సమాచారం. వాటిని మాఫీ చేసేందుకు 7 వేల నుంచి 8 వేల కోట్లు అవసరం ఉంటుందని చెబుతున్నారు. అందుకు సరిపడా మొత్తాన్ని ఆర్థికశాఖ సిద్ధం చేసినట్లు సమాచారం. ఎఫ్ఆర్బీఎమ్ పరిధికి లోబడి తీసుకున్న రుణాలతోపాటు ఇతర మార్గాల్లో వచ్చిన నిధులను ఇందుకోసం సిద్ధంగా ఉంచినట్లు తెలిసింది.

అన్నదాతల హర్షం

18వ తేదీ సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో నగదు జమ కానుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబురాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సైతం ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం బ్యాంకర్లకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమ చేసుకుంటే బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది.

సమావేశంలో మాట్లాడుతున్న బీవీ రాఘవులు

అధర్మ శాస్త్రాలను తిరస్కరించాలి

- సామాజిక పీడన, ఆర్థిక దోపిడీని అంతం చేయాలి
- కులవివక్షను సమర్థించే బీజేపీని నిరోధించాలి
- దళిత శోషన్ ముక్తి మంచ్ జాతీయ ఉపాధ్యక్షుడు బీవీ రాఘవులు

అక్షరదర్బార్, హనుమకొండ: దేశంలో అసమానతలను చట్టబద్ధం చేసిన అమానవీయ అధర్మశాస్త్రాలను ప్రతి ఒక్కరు తిరస్కరించాలని, సామాజిక పీడన ఆర్థిక దోపిడీకి వ్యతిరేక వికకాలంలో ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించాలని దళిత్ సోషల్ ముక్తి మంచ్ (డీఎస్ఎంఎం) జాతీయ ఉపాధ్యక్షులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ దీపా విద్యుత్ భవన్‌లో నిర్వహిస్తున్న కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణా తరగతుల్లో కులం – వర్గం అనే అంశంపై మాట్లాడారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రాఘవులు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కులం పేరుతో మనుషుల్ని విభజించి వంశపారంపర్యంగా అసమానతల్ని చట్టబద్ధం చేసిన దుర్మార్గ శాస్త్రాలను ప్రతి ఒక్కరు తిరస్కరించాలన్నారు. భూమి, చదువు, ప్రకృతి వనరులను మెజారిటీ ప్రజలకు దక్కనీయకుండా చేసిన ఆ తప్పుడు శాస్త్రాల వల్లే దేశం నేటికీ వెనుకబడి ఉందన్నారు. దేశ అభివృద్ధికి ఆటంకంగా కులం నిలిచిందన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని సంపూర్ణంగా సమర్థించే రాజకీయ పార్టీ బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. బీజేపీ విధానాలను బలపరిచే వాళ్ళు కులఅసమానతల్ని అంగీకరించడం, సమర్థించడమేనని చెప్పారు. దళితులు బలహీన వర్గాలపై రోజురోజుకి పెరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను బీజేపీ ఖండించిన పాపాన పోలేదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్నప్పుడల్లా రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు నాశనం చేయడానికి పథకం ప్రకారం కుట్ర చేస్తుందని అన్నారు. దేశంలో కీలక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం, కార్పొరేట్ శక్తులకు అమ్మడం ద్వారా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీజేపీ పని చేస్తుందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సిద్ధిస్తుందన్నారు. బీజేపీ మనువాద విధానాలను సామాజిక, ప్రజాస్వామిక, అభ్యుదయ శక్తులు సమైక్యంగా ప్రతిఘటించాలన్నారు. రాజ్యాంగ లౌకిక విలువల పరిరక్షణ కోసం విశాల ఐక్యవేదిక ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు సంఘ నిర్మాణం పని పద్ధతులు అంశంపై బోధించారు. కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ టీ స్కైలాబ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద సంపత్, పల్లెర్ల లలిత, నందిపాటి మనోహర్, ఆరూరి కుమార్, డీ రాధాకృష్ణ, డీ రామ్మూర్తి, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విజయసారథి

కమ్యూనిస్టుల సత్తా చూపాలి

అక్షర దర్బార్, కేసముద్రం : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, నియోజక వర్గ కార్యదర్శి బి.అజయ్ సారథి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం కౌంటం ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా దాట వేస్తోందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించడం వల్ల ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతారని అన్నారు. అనంతరం ఇటీవల మరణించిన నాయకురాలు పేర్ని మల్లమ్మ సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పెరుగు కుమార్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, బోనగిరి హైమావతి, గుండెల కొమురయ్య, సోమయ్య, గురువయ్య, ఇమామ్ పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. గణపురం మండలంలోని ధర్మారావుపేట, భూపాలపల్లి రూరల్ మండలం ఎస్ఎం కొత్తపల్లి, రేగొండ మండలం మడతపల్లి, కోరికొత్తపల్లి మండలం చిన్నకోడెపాక గ్రామాల్లో చెరువు కట్ట పనులు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ శివారులోని సీపీఐ గుడిసెవాసులు నివాసం ఉంటున్న ప్రాంతంలో రూ.2 లక్షల వ్యయంతో నూతనంగా వేసిన బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. పలు గ్రామాల్లో జరిగిన మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

సమగ్ర కుల గణన చేపట్టాలి : ఆముదాల

అక్షర దర్బార్, పరకాల : రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమిస్తామని పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ అన్నారు. బుధవారం మల్లేశంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన కుల గణన, బీసీ రిజర్వేషన్ హామీని ప్రభుత్వానికి గుర్తు చేయడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఈనెల 14న సమగ్ర కులగణన సాధన యాత్రను నిర్వహిస్తున్నామని, ఈనెల 18న హన్మకొండ హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్లో సభ ఉంటుందని, బీసీ కులస్తులందరూ అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బొగ్గు బ్లాకుల వేలాన్ని వ్యతిరేకిద్దాం

సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక

సమావేశంలో మాట్లాడుతున్న ఐక్యవేదిక నాయకులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బొగ్గు బ్లాక్ లో వేలం పాటను ఐక్యంగా ఉండి వ్యతిరేకిద్దామని తద్వారా సింగరేణి పరిరక్షించుకుందామని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం భూపాలపల్లి లోని సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ రియాజ్ అహ్మద్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి ఆధ్వర్యంలో ఎన్నో పరిశోధనలు చేసి దాదాపు రూ.1200 కోట్లకు పైగా ఖర్చు చేసి నూతనంగా ఆరు బ్లాకుల్లో బొగ్గు నిక్షేపాలను కనుగొన్నట్లు తెలిపారు. కార్పొరేట్ శక్తులైన ఆదానీ, అంబానీలకు ఈ బ్లాకులను అప్పగించే కుట్రను కేంద్ర ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కార్మిక సంఘాలు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలపై ఉందన్నారు. సమావేశంలో హెచ్ఎంఎస్, ఐఎఫ్ టీయూ, టీఎస్ యూఎస్, ఏఐఎఫ్ టీయూ, టీఎన్ టీయూసీ, ఎస్ జీకేఎస్ కార్మిక సంఘాల నాయకులు జక్కుల నారాయణ ,నీరటి రాజన్న, నరేష్, దేవసత్యం, జూపల్లి మల్లేష్, దాసరి జనార్దన్, కాసర్ల ప్రసాదరెడ్డి, మహ్మద్ అలీ, నరసయ్య, రాళ్లబండి బాపు, వేరేటి శ్రీధర్, చంద్రశేఖర్, శంకర్, వెంకన్న, పాల్గొన్నారు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీలో సీసీ కెమెరాలను బుధవారం భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలందరూ తమ తమ గ్రామాలు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా నేరాలను నియంత్రించవచ్చని అన్నారు.